క్లుప్తంగా

ఘనంగా దత్తాత్రేయునికి పూజలు

అంబాజీపేట: మండల తహసీల్దార్ కార్యాలయం సమీపాన ఉన్న శ్రీషిర్డీసాయి ఆలయంలో కొలువుదీరిన దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామికి అభిషేకాలు నిర్వహించి అలంకరించారు. ఆలయ అర్చకుడు కృష్ణఫణిశర్మ పర్యవేక్షణలో దత్తాత్రేయస్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, దత్తహోమం, సహస్ర నామాలతో అభిషేకాలు, హారతి నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే చిరతపూడి, ఇరుసుమండ, పుల్లేటికుర్రు, ముక్కామల గ్రామాల్లో దత్తాత్రేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: మండలంలోని అయినవిల్లి, కె.జగన్నాథపురం గ్రామాల్లో దత్తత్రేయ జయంతిని ఆదివారం ఘనంగా జరిపారు. అర్చకుల ఆధ్వర్యంలో దత్తాత్రేయస్వామికి విశేష పూజలు, అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బీసీ మంత్రులకు 19న విజయవాడలో సన్మానం



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వీరబ్రహ్మం

మామిడికుదురు: ఈ నెల 19న విజయవాడ క్లబ్‌లో రాష్ట్రంలోని బీసీ మంత్రులకు సన్మానం ఏర్పాటు చేశామని బీసీ ఉద్యోగుల రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం తెలిపారు. మామిడికుదురులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, రాష్ట సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన సభ ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 300 మంది బీసీ ఉద్యోగులు సన్మాన సభకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సన్మాన సభకు బీసీ ఉద్యోగులను సమాయత్తం చేసేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్నామన్నారు. సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు రామానుజం శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కొల్లు గోవిందు, కోనసీమ జిల్లా అధ్యక్షుడు గుబ్బల మురళీకృష్ణ పాల్గొన్నారు.

బాలాజీ దర్శనంతో పులకించిన భక్తజనం



శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుదీరిన బాలబాలాజీస్వామి

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోవిందా... గోవింద... అంటూ భక్తులు శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుదీరిన శ్రీబాలబాలాజీ స్వామిని దర్శించుకొన్నారు. భక్తుల గోవిందనామ స్మరణలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సర్వాలంకార శోభితుడైన బాలబాలాజీ స్వామి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు ఆనందపరవశులయ్యారు. స్వామి వారికి వివిధ సేవల ద్వారా రూ.1,46,205 ఆదాయం వచ్చింది. లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ.33,915, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.31 వేల ఆదాయం లభించింది. నిత్యాన్నదాన ట్రస్టుకు భక్తులు రూ.48,514 విరాళాలుగా అందించారని ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

దివ్యాంగుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆలమూరు: దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని చొప్పెల్లలోని తక్షశిల విద్యాలయం ఆవరణలో ఆదివారం విభిన్న ప్రతిభావంతుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాలు జరిగాయి. ఈ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభకు ఎమ్మెల్యే బండారుతో పాటు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం దివ్యాంగుల కు ట్రైసైకిళ్లను, వీల్ చైర్లను, ఆర్టీసీ బస్సు పాస్‌లను పంపిణీ ఎమ్మెల్యే బండారు పంపిణీ చేశా రు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, కొత్తపేట నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్నారు.

వెదజల్లు.. భలే బాగు

- ఆసక్తి కనబరుస్తున్న రైతులు
- స్వల్పకాలిక వంగడాల సాగు మేలు
- చురుగ్గా దాళ్వా వ్యవసాయ పనులు



పెదపళ్లలో వెదజల్లు సాగు చేపట్టిన రైతులు

ఆలమూరు: వ్యవసాయంలో రోజురోజుకూ పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని శ్రమను, పెట్టుబడిని తగ్గించేందుకు రైతులు వివిధ రకాల అధునాతన, పురాతన పద్ధతులను మేళవించి వ్యవసాయం చేపడుతున్నారు. రబీ సీజన్‌లో తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలన్న స్వల్పకాలంలో దిగుబడికి వచ్చే ఆధునిక వంగడాలను సాగు చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తుంది. ఖరీఫ్ సీజన్ కంటే రబీ సీజన్‌కు వెదజల్లు సాగు ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్న కొంతమంది రైతులు అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని వెదజల్లు సాగు విధానాన్ని ఎంచుకున్నారు. కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని వివిధ మండలాల్లో సుమారు 65 వేల ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. అందులో ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 80 శాతం మేర వెదజల్లు సాగు విధానాన్ని రైతులు అవలంబిస్తున్నారు. సాగునీటిని ఆదా చేసేందుకు, పంటలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడేందుకు వ్యవసాయశాఖ జనవరి రాబోయే ఏడాది జనవరి తొలివారంలోపు వెదజల్లు విధానాన్ని పూర్తి చేయాలని, జనవరి రెండో వారానికి వరినాట్లు పూర్తి చేయాలని సూచించడంతో రైతులు తమ పనులను వేగవంతం చేశారు. దీని వల్ల మూడో పంట కూడా సాధ్యమవుతుందనే వ్యవసాయశాఖ సూచనలు రైతులపై తీవ్ర ప్రభావం పడింది.

కొత్త రకం వంగడాలు మేలు

సాధారణంగా రబీలో డెల్టా ప్రాంత వాసులు వరిలో ముతక రకాలైన బొండాలు (ఎంటీయూ 3626) రకం కంటే త్వరితగతిన దిగుబడికి వచ్చే ఎంటీయూ 1121 రకాన్ని సాగు చేయాలని వ్యవసాయశాఖ చెబుతుంది. కేరళ మార్కెట్ మీద ఆధారపడ్డ బొండాలు ధాన్యానికి గత నాలుగేళ్ల నుంచి ధర ఆశించిన విధంగా లేకపోవడంతో ఈ సీజన్‌లో తక్కువ సమయానికి కోతకు వచ్చే కొత్త రకాలను సాగు చేసేందుకు రైతులు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఎంటీయూ 1121తో పాటు తరంగిణి, శ్రీధృతి, చంద్ర తదితర నూతన వండగాలు తెగుళ్లను తట్టుకుని ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించడంతో రైతులు ఈ వరి వంగడాలను వాడుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సంప్రదాయరీతిలో కొన్ని చోట్ల నారుమడులు వేస్తున్నా.. చాలా వరకు రైతులు వెదజల్లేందుకే మొగ్గు చూపుతున్నారు. పెట్టుబడి నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు కూడా వెదజల్లు సాగు వల్ల కలిగే లాభాలను వివరించడంతో రైతులు కూడా ఈ విధానాన్నే పాటించేందుకు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు.

పెట్టుబడి ఆదా

సాధారణ పద్ధతిలో వరిసాగు చేయాలంటే ఎకరం పొలంలో వరిసాగుకు వరి నారుమడికి ఎనిమిది బస్తాల విత్తనాలు అవసరమవుతాయి. అదే వెదజల్లు పద్ధతిలో కేవలం నాలుగు బస్తాల వరి విత్తనాలు మాత్రమే అవసరమవుతాయని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు కూలీల సమస్య తప్పుతుంది. నారుమడులు పోసి ఊడ్చేందుకు పట్టే ఎక్కువ సమయాన్ని వెదసాగుతో అరికట్టవచ్చు. దీంతో పాటు పెట్టుబడి పరంగా సుమారు రూ.నాలుగు వేల వరకూ ఆదా అవుతుంది. ఇప్పటికే రైతులు పలు చోట్ల ఇప్పటికే వెదజల్లేందుకు దమ్ములు చేస్తుండగా మరికొన్ని చోట్ల విత్తనాలు వెదజల్లడం పూర్తయింది.

కనీస జాగ్రత్తలు పాటించాలి



వెదజల్లు సాగు విధానంలో కనీస జాగ్రత్తలు పాటిస్తే మంచి ఫలితాలుంటాయి.. ఎకరానికి 16 నుంచి 20 కిలోల విత్తనాలను నాటాలి. నాటే 15 రోజుల ముందు ఒకసారి చేనుకు దమ్ము చేయాలి. నాలుగు రోజులు ముందుగా చదును చేయాలి. ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ కాలువలను ఏర్పాటు చేయాలి. వెదజల్లు సాగులో విపరీతంగా కలుపు వస్తుందనే అపోహ ఉన్నా నివారణకు చర్యలు తీసుకుంటే సమస్యను అధిగమించవచ్చు.

– కె.నాగేశ్వరరావు, ఏడీఏ, ఆలమూరు

వెదజల్లు విధానంతో పెట్టుబడి ఆదా



వెదజల్లు విధానంలో వరిసాగు చేయడం వల్ల పెట్టుబడి ఆదా అవుతుంది. దీంతో పాటు రబీ సీజన్‌లో సంభవించే తెగుళ్లను తట్టుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయశాఖ సూచనల మేరకరు వెదజల్లు విధానాన్ని అవలంభిస్తున్నాం.

– తోరాటి వెంకన్న, రైతు, సంధిపూడి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మలికిపురంలో కలసిన పూర్వ విద్యార్థులు

మలికిపురం: మలికిపురం ఏఎఫ్‌డీటీ హైస్కూల్‌లో 1982–83లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో చక్కని ఆహ్లాద వాతావరణంలో ఆటపాటల మధ్య ఉల్లాస భరితంగా సాగింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఉత్సాహంగా సాగింది. నాటి విద్యార్థులంగా అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కడలి మెహర్‌ప్రకాష్, ఎస్. దివాకర్, కడలి సత్య సుబ్రహ్మణ్యం, ఓ భాస్కర్, శ్రీరామ్, రవివర్మ, ఆనంద్, ఆనంద్‌రాజు, తులసి భాస్కర్, మిరియాల హనుమంతరావు, జంపన శ్రీను, సుబ్బరాజు, లింగోలు బాబు, ప్రసాద్, రామారావు, పిప్పళ్ల మాధవి, తులసిదేవి, వీవీవీ కుమారి ఇంకా 50 మంది పైగా విదేశాల్లో స్థిరపడ్డ నాటి విద్యార్థులు హాజరయ్యారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో పుష్ప–2 నటుడు

అయినవిల్లి: పుష్ప–2 సినిమా బ్లాక్ బాస్టర్ కావడంతో అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారిని ఆ సినిమాలో నటించిన సినీనటుడు పుష్ప సురేష్‌శర్మ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సినినటుడు సురేష్ శర్మ మాట్లాడుతూ భారతీయ చిత్ర పరిశ్రమలో పుష్ప–2 రికార్డు సృష్టించి తిరుగులేని ఘనత సాధించిందన్నారు. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ తెలుగు వారి కీర్తి ఎగరవేశారన్నారు. సరైన కారణాలు లేకుండా హీరో అల్లు అర్జున్ అరెస్ట్ చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. పుష్ప–2 విజయంలో భాగంగా ఆలయంలో సురేష శర్మ యూనిట్ సభ్యులు, ఆయన కుటుంబసభ్యులతో కలసి పూజలు నిర్వహించారు.

రోలర్ స్కేటింగ్‌లో ట్విన్స్ విద్యార్థుల ప్రతిభ



రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ట్విన్స్‌తో మరికొంత మంది విజేతలు

అయినవిల్లి: 62వ రోలర్ స్కేటింగ్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని కె.జగన్నాథపురానికి చెందిన ట్విన్స్ హలిష్, హవిషా ప్రతిభ కనబరిచారు. ఇటీవల ఈ పోటీలు తమిళనాడులోని పొల్లాచిలో జరిగాయి. రోలర్ స్కేటింగ్ పోటీల్లో ట్విన్స్ పితాని హవిష్, పితాని హవిషా జోడి పాల్గొన్నారు. వీరు ఇద్దరూ రెండు గోల్డ్‌మెడల్స్‌ను గెలుచుకున్నారు. 11 నుంచి 14 ఏళ్ల వయస్సు కేటగిరీలో కపుల్ డ్యాన్స్ షో, గ్రూప్ ఈవెంట్లలో వీరు అద్భుత ప్రదర్శన ఇచ్చా రు. ఈ విజయానికి ప్రతిపాదకులు కోచ్ చిట్టిబాబు (ఆంధ్రప్రదేశ్ కోచ్), పి. సత్యనారాయణ (ఇండియా కోచ్) మార్గదర్శకత్వం వహించారు. వీరి తల్లిదండ్రు లు పితాని రాజశేఖర్, మమత ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



హైదరాబాద్‌లో ప్రతిభా పురస్కారాలు స్వీకరిస్తున్న విద్యార్థులు

ఆలమూరు: చెముడులంకలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రాంతీయ భాషల ప్రతిభ పోటీల్లో అత్యుత్తమ పురస్కారాలు లభించాయి. ఇటీవల హైదరాబాద్‌లోని మన సంస్కృతి నెట్‌వర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలోని విద్యార్థులకు నిర్వహించిన తెలుగు, హిందీ భాష ప్రతిభ పోటీల్లో విద్యార్థినులు పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. తెలుగు ప్రతిభ పురస్కారాల విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న నంద్యాల నవ్య తేజశ్రీ (ప్రథమ), హిందీ ప్రతిభా పురస్కారాల విభాగంలో కంభంపాటి తనిష్క (ద్వితీయ) స్థానాలు సాధించారు. హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ సరస్వతి కళాపరిషత్‌లో పురస్కారాల పంపిణీ విభాగంలో ప్రముఖ పాటల రచయిత సుద్దాల అశోక్ తేజతో పాటు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా విద్యార్థులు పురస్కారాలు, నగదు బహుమతులు స్వీకరించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



పలివెలలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీ సేవా సంస్థ సభ్యులు

ఆలమూరు: గ్రామంలో ఆదివారం రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా జరిగింది. స్థానిక మండల వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య సంఘ నాయకులు పాల్గొని పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు చేసిన కృషిని వివరించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులు అవమానాలకు గురికావడం సహించలేని పొట్టి శ్రీరాములు అప్పుడు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు 58 రోజులు అమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించారన్నారు. ఆంధ్రుల హృదయాల్లో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయంగా గుర్తుండిపోతుందని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అయినవిల్లి: ఆంధ్ర రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ముక్తేశ్వరం సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి వర్ధంతి జరిపారు.

కొత్తపేట: మండలంలోని పలివెలలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. మహాత్మా గాంధీ అధ్యయన వాసవీ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు దుళ్ల వెంకటేశ్వర్లు, కంకటాల శ్రీరామమూర్తి నిర్వహించిన ఈ వర్ధంతి వేడుకల్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం పార్లమెంటు ఆవరణలోను, అమరావతిలోను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలన్నారు. సంఘ సభ్యులు కంకటాల పెదబాబు, జి.నరసింహమూర్తి, జి.త్రిమూర్తులు పి వెంకటేషు పాల్గొన్నారు.

మాలల మహాగర్జనకు తరలివెళ్లిన నాయకులు



అంబాజీపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

అంబాజీపేట: గుంటూరులో జరిగే మాలల సింహగర్జనకు అంబాజీపేట మండలం నుంచి మాల మహానాడు నాయకులు, యువకులు ఆదివారం వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. అంబాజీపేట బస్‌స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మండల మాల మహానాడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు అధ్యక్షతన పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని దీనిని అడ్డుకుని మాలల సత్తా చట్టాచాపాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నేలపూడి స్టాలిన్ బాబు, మహానాడు నాయకులు పులిదిండి వీరవెంకట సత్యనారాయణ, సర్పంచ్ జల్లి బాలరాజు, నెల్లి వెంకటరమణ తదితరులు అన్నారు. అనంతరం వివిధ వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

కొబ్బరి వ్యాపారి ఇంట్లో చోరీ

అయినవిల్లి: కె.జగన్నాథపురం గ్రామంలో ఓ కొబ్బరి వ్యాపారి ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి రూ.40 గ్రాముల బంగారం, రూ.లక్ష నగదు చోరీ చేశారు. అయినవిల్లి హెడ్ కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాస్ కథనం ప్రకారం.. కె.జగన్నాథపురం గ్రామానికి చెందిన ఓదురి వెంకటేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలసి ఇంటికి తాళం వేసి ఈ నెల 13న శ్రీశైలం వెళ్లారు. ఆదివారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చారు. అప్పటికే ఇంటి తాళాలు, తలుపులు పగలగొట్టి ఉండడం, బీరువాలోని దుస్తులు చిందవందరగా పడేయడం గమనించారు. బీరువాలోని 40 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదు చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అగ్నిప్రమాద బాధిత బాలికకు ఆర్థికసాయం



బాలికకు సాయం అందజేస్తున్న కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు

రావులపాలెం: దీపావళి బాణసంచా కాలుస్తుండగా అగ్నిప్రమాదం జరిగి శరీరం కాలిపోయిన బాలిక వైద్యానికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు ఆదివారం రూ.12 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన వాసంశెట్టి జాహ్నవిశ్రీ (9) సంవత్సరాలు. బాణసంచా కాలుస్తుండగా అగ్నిప్రమాదం జరగడంతో శరీరం కాలిపోయింది.

ఇప్పటి వరకూ వైద్యానికి రూ.5 లక్షలు ఖర్చు పెట్టారు. ఇంకా మరో రూ.5 లక్షలు అవుతుందని వైద్యులు తెలిపారు. రైస్ మిల్లులో పని చేసుకునే జాహ్నవి తండ్రి వీరబాబుకు అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులను సాయం కోరారు. దీంతో కాకినాడలో బాలిక వైద్యం పొందుతున్న ప్రైవేట్ ఆస్పత్రికి సంస్థ సభ్యులు వెళ్లి రూ.12 వేలు చెక్కును సాయంగా అందజేశారు.

హరేకృష్ణ మంత్రంతో మానసిక ప్రశాంతత

అయినవిల్లి: హరే కృష్ణ మంత్రం, జపంతో మానసిక ప్రశాంతత అలవడుతోందని, వారిని కృష్ణుడే దగ్గరుండి నడిపిస్తారని అంతర్జాతీయ శ్రీకృష్ణ మందిర్ నిర్వాహకుడు సుందర శ్రీనివాస్‌దాస్ ప్రభూజీ అన్నారు. ఆదివారం సల్లచెరువులో అంతర్జాతీయ శ్రీకృష్ణమందిరంలో ఈ కృష్ణునికి విశేష అభిషేకాలు, పూజలు జరిపారు. సుందర శ్రీనివాస్‌దాస్ ప్రభూజీ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అణువుఅణువునా ఉండి భక్తులను కాపాడతారన్నారు. ఆయన సేవలో ప్రతిక్షణం గడపాలన్నారు. అనంతరం స్వామివారి మహిమలను వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.

ఆలమూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

హోదా	పేరు	ఫోన్ నంబర్
తహసీల్దార్	కెజె.ప్రకాష్‌బాబు	98499 03902
రావులపాలెం సీఐ	సీహెచ్.విద్యాసాగర్	94407 96537
సబ్ ఇన్‌స్పెక్టర్	ఎం.అశోక్	9440904849
ఎంపీడీఓ	కె.జాన్‌లింకన్	94938 17051
ఈఓపీఆర్‌డీ	ఏ రాజు	83175 42815
ఏడీఏ	కె.నాగేశ్వరరావు	83310 56664
ఏఓ	ఎస్.లక్ష్మీ లావణ్య	83310 56557
ఏపీఓ	జి.అరుణకుమారి	70933 23644
ఏపీఎం	ఎం.ధనరాజు	98499 01696
హౌసింగ్ జేఈ	డి.శ్రీనివాసు	70939 30448
ఎంఈఓ–1	బి,అప్పాజీ	80748 05733
ఎంఈఓ–2	కెవి.సుబ్బరాజు	96189 37973
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	పి.పద్మ	91001 21135
సీడీపీఓ. కొత్తపేట	పి.శారద	94408 14683
చొప్పెల్ల పీహెచ్‌సీ	డి.సువర్చలాదేవి	70136 40523
పెదపళ్ల పీహెచ్‌సీ	పి.భవానీశంకర్	88017 87816
ఇరిగేషన్ జేఈ	కృష్ణ త్రిమూర్తులు	83286 29109
పశుసంవర్ధకశాఖ ఏడీ	ఎల్.అనిత	95503 93727
పశువైద్యాధికారి	జి.భానుప్రసాద్	95332 87404
ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్	డి.నాగేశ్వరరావు	97012 87828
ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్	పి.రాంబాబు	91609 88844
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	టిఎస్‌వి,నాగలక్ష్మి	63099 39852
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	వై.అరుంధతి	89778 30575
ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి	పి,గోపిరామ్	93467 87187
మండల ఇంజనీరింగ్ జేఈ	డి.వీరభద్రరావు	83175 43987
ఆర్‌అండ్‌బీ జేఈ (ఇన్‌చార్జి)	సూర్యనారాయణ	94408 18285

ఆలమూరులోని ప్రధాన బ్యాంకులు, కార్యాలయాలు

కార్యాలయం/బ్యాంకు పేరు	గ్రామం	ఎస్‌టీడీ కోడ్	ఫోన్ నంబర్
పోలీసు స్టేషన్	(ఆలమూరు)	08855	278433
సబ్ రిజిస్ట్రార్	(ఆలమూరు)	08855	278235
సబ్ ట్రెజరీ	(ఆలమూరు)	08855	278418
వ్యవసాయ మార్కెట్ కమిటీ	(ఆలమూరు)	08855	278298
యాక్సిస్ బ్యాంక్	(ఆలమూరు)	08855	279433
యూనియన్ బ్యాంక్	(ఆలమూరు)	08855	278448
ఇండియన్ బ్యాంక్	(ఆలమూరు)	08855	278440
డీసీసీబీ బ్యాంక్ (బ్రాంచి)	(ఆలమూరు)	08855	278591
బ్యాంక్ ఆఫ్ బరోడా	(పెదపళ్ల)	08855	278583
యూనియన్ బ్యాంక్	(జొన్నాడ)	08855	279545
గోదావరి గ్రామీణ బ్యాంక్	(పెదపళ్ల)	08855	294703
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	(మడికి)	0883	2493272
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	(చెముడులంక)	0883	2493560
గోదావరి గ్రామీణ బ్యాంక్	(నర్సిపూడి)	0883	2493510
గోదావరి గ్రామీణ బ్యాంక్	(చొప్పెల్ల)	0883	2493113

ఆలమూరు మండంలోని పంచాయతీ కార్యదర్శులు

గ్రామం	కార్యదర్శులు	ఫోన్ నంబర్లు
ఆలమూరు	కె.మోక్షాంజలి (గ్రేడ్–1)	98487 75186
సంధిపూడి	ఎస్.వీర్రాజు (గ్రేడ్–1)	83748 47330
పినపళ్ల	ఎస్.వీర్రాజు (గ్రేడ్–1)	83748 47330
పెదపళ్ల	వి.వేణి (గ్రేడ్–1)	98668 22036
చింతలూరు	వి.వేణి (గ్రేడ్–1)	98668 22036
సూర్యారావుపేట	కె.హరేరామ్‌రెడ్డి	94928 31392
కలవచర్ల	వి.వేణి (గ్రేడ్–1)	98668 22036
పెనికేరు	జె.అయ్యన్న	93948 45937
నవాబుపేట	ఎస్.రాబాబు	63034 87949
నర్సిపూడి	కె.కృష్ణ	94949 04849
చొప్పెల్ల	ఎం.వెంకటరెడ్డి (గ్రేడ్–1)	99519 32244
బడుగువానిలంక	ఎం.వెంకటరెడ్డి (గ్రేడ్–1)	99519 32244
జొన్నాడ	సీహెచ్.సుభాష్	83418 16561
చెముడులంక	సీహెచ్.సుభాష్	83418 16561
మూలస్థాన అగ్రహారం	చిక్కాల వీరమాత	84065 66729
మడికి	బి.వెంకటరత్నం (గ్రేడ్–1)	99485 88418
మోదుకూరు	కె.సాయి ప్రసాద్ (గ్రేడ్–1)	94413 91824
గుమ్మిలేరు	కె.సాయి ప్రసాద్ (గ్రేడ్–1)	94413 91824

ఆలమూరు మండలంలోని వీఆర్వోల నంబర్లు

గ్రామం పేరు	రెవెన్యూ అధికారులు పేర్లు	ఫోన్ నంబర్లు
ఆలమూరు–1	జి.సత్యప్రసాద్	80083 25767
ఆలమూరు–2	సీహెచ్ భారతి	99088 02042
సంధిపూడి	టి.రమేష్	96187 96775
పినపళ్ల (ఇన్‌చార్జ్)	బి.ఉదయ్‌కుమార్	94942 27127
పెదపళ్ల	బి.ఉదయ్‌కుమార్	94942 27127
చింతలూరు	కె.రాజశేఖర్	99498 43666
సూర్యారావుపేట (ఆలమూరు–3)	పి.సుజాత	85000 02047
పెనికేరు	టి.రాంబాబు	97044 68600
కలవచర్ల (పెనికేరు–2)	కె.స్వామినాయుడు	79817 99743
నర్సిపూడి	బి.యేసేపు	94944 97838
బడుగువానిలంక	ఎస్.సిద్ధార్థ్‌కుమార్	99121 22128
జొన్నాడ–1	టి.రామకృష్ణ	79898 30831
జొన్నాడ–2 (ఇన్‌చార్జ్)	టి.రామకృష్ణ	79898 30831
చెముడులంక–1	టి.సూర్యప్రకాష్	90006 76439
చెముడులంక–2	జి.నాగజ్యోతి	86883 05406
మూలస్థాన అగ్రహారం–1	ఎ.శ్రీనివాసరావు	98489 05599
మూలస్థాన అగ్రహారం–2	సీహెచ్ రవికుమార్	94908 43559
మడికి–1	ఎస్.కొండలరావు	97043 35183
మడికి–2	డి.సుదర్శన్‌రావు	75692 47225
మడికి–3	ఎస్.వెంకట్రావు	99493 40789
మోదుకూరు	కట్టా ప్రసాద్	99519 13332
గుమ్మిలేరు	ఎస్.వినాయకుడు	99899 17532
చొప్పెల్ల–1 (ఇన్‌చార్జ్)	బి.ఉదయ్‌కుమార్	94942 27127
చొప్పెల్ల–2 (నవాబుపేట)	జి.రామకృష్ణ	98499 75041